# బృహత్
# వైద్య రత్నాకరం



MOHAN PUBLICATIONS
Devullu
Devullu.com

మోహన్‌పబ్లికేషన్స్ వారి గ్రంథాలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో
**Devullu.com**

# బృహద్వైద్యరత్నాకరము

## ఆయుర్వేద వైద్య గ్రంథము

వ్యాఖ్యానకర్త :

**శ్రీ వేంకటాచార్య పండిట్**

సంపాదకులు :

**చక్రవర్తుల పద్మనాభశాస్త్రి**

డోర్‌నెం. 13-2-22

ఫోన్ : (0883) 2434373

కోటిలింగాలపేట, రాజమండ్రి-4.

ప్రకాశకులు :

**మోహన్ పబ్లికేషన్స్**

**కోటగుమ్మం, రాజమహేంద్రవరం -533 101.**

online book store : www.Devullu.com

శ్రీకృష్ణాయ నమః

# బృహద్వైద్యరత్నాకరము

## ప్రథమ తరంగము

## మఙ్గళాచరణము

శ్లో॥ శ్రియశ్శ్రియం షడ్గుణపూరపూర్ణం శ్రీవత్సచిహ్నం పురుషం పురాణమ్ ।
శ్రీకణ్ఠ పూర్వామరబృన్దవన్ద్యం శ్రియఃపతిం తం ప్రణమామి నిత్యమ్ ॥

తా॥లక్ష్మీదేవికి సంపదయైనవాఁడును, జ్ఞానశక్తిబలైశ్వర్య వీర్యతేజస్సులనెడు షడ్గుణములచే నిండినవాఁడును, వక్షస్థలమును శ్రీవత్సమనెడు చిహ్నముగలవాఁడును, పురాణపురుషుండును, శంకరాది దేవతలచే నుతింపఁబడువాఁడును ఆగు శ్రీమన్నారాయణుని నమస్కరించెదను.

### లక్ష్మీప్రార్థన

శ్లో॥ కిఞ్జల్క రాజి రివ నీలసరోజమగ్నా లేఖేవ కాఞ్చనమయీ నికషోపలస్థా।
సౌదామినీ జలదమణ్డలగామినీవ పాయా దురస్థ్సలగతా కమలా మురారే॥

తా॥ నల్లకలువలయందలి కింజల్కములపంక్తివలెను, బంగారముపిఱసెడుఱాతి యందంటుకొన్న స్వర్ణలేఖభంగియు, మేఘమండలమందలి మెఱుపుచందంబునను, శ్రీమహావిష్ణువు వక్షస్థలమున నెలకొనియున్న లక్ష్మీదేవి రక్షించుగాక.

శ్లో॥ శ్రీగౌతమాన్వయాబ్ధీందు ర్వేంకటాచార్యనామకః। నానావైద్యకతంత్రాణి సమాలోక్య యథామతి ॥
బాలానాం సుఖబోధాయ చికిత్సకహితాయ చ। కుర్వే శ్రీమద్బృహద్వైద్యరత్నాకర మహం సుధీః॥

తా॥ గౌతమవంశ మనెడు క్షీరసముద్రమునకుఁ బూర్ణచంద్రుని వంటివాఁడనై వేంకటాచార్యనామధేయుండనగు నేను, ధన్వంతర్యాది ప్రణీతంబులైన యనేకంబలగు ఆయుర్వేదశాస్త్రంబులజక్కగ నాలోకించి బాలురకు సులభముగఁ దెలియుటకును, వైద్యహితముకొఱకును "బృద్వైద్యరత్నాకరము" అను గ్రంథమును రచించెదను.

### ఆయుర్వేదోత్పత్తి

శ్లో॥ బ్రహ్మాస్మృత్వా యుషో వేదం ప్రజాపతి మజిగ్రహత్।
స దస్రౌతౌ సహస్రాక్షం సోఽత్రిజం సముపాదిశత్॥
సోఽగ్నివేశం చ భేడం చ జాతుకర్ణం పరాశరం । క్షారపాణిం చ హారీత మాయుర్వేద మపాఠయత్
బ్రహ్మ ప్రజాపతి ర్దస్రౌ దేవరా డత్రిజ స్తథా। స్వనామ్నా సంహితాం చక్రే పృథక్కల్యాణహేతవే ॥
తంత్రస్య కర్తా ప్రథమ మగ్నివేశోఽభవ త్పురా । తతో భేడాదయ స్సర్వేపృథక్ తంత్రాణి తేనిరే ॥

తా॥ మొదట బ్రహ్మదేవుండు ఆయుర్వేదమును స్మరించి దక్షప్రజాపతి కుపదేశించె, ఆదక్షుండు అశ్వినీదేవతలకును, అశ్వినీదేవతలు ఇంద్రునికిని, ఇంద్రుండు ఆత్రేయునికిని, ఆత్రేయుండు అగ్నివేశ, భేడ, జాతుకర్ణ, పరాశర, క్షారపాణి హారీతులకును ఉపదేశించెను. బ్రహ్మ, దక్షప్రజాపతి, అశ్వినీదేవతలు, ఇంద్రుఁడు ఆత్రేయుడు వీరుతమ తమ నామములనిడి మంగళార్థము వేఱువేఱు సంహితలను రచియించిరి. ప్రథమమున అగ్ని వేశుండును, పిమ్మట భేడుఁడు మొదలైన వారును తంత్రకర్తలైరి.

## ఆరోగ్యవర్ణనము

శ్లో॥ ధర్మార్థకామమోక్షాణా మారోగ్యం మూల ముత్తమం ।రోగా స్తస్యాపహర్తార శ్రేయసో జీవితస్య చ॥

తా॥ ధర్మము, అర్థము, కామము, మోక్షము వీనికి ఉత్తమమైన కారణము ఆరోగ్యము, ఆయారోగ్యమును, జీవితమును, సుఖమును హరించునని రోగములు.

## వ్యాధి ప్రకార భేదము

శ్లో॥ వ్యాధయో ద్వివిధా, ప్రోక్తా శ్శారీరా మానసా స్తథా। శారీరా జ్వరకుష్ఠాద్యా ఉన్మాదాద్యా మనోభవాః ॥

తా॥ ఆరోగములు, శారీరములు, మానసములు అని రెండు విధములు. జ్వర, కుష్ఠాదిరోగములు శారీరములు, ఉన్మాదాదులు మానసములు.

## ఆరోగ్య లక్షణములు, వ్యాధి లక్షణములు

శ్లో॥ దోషాణాం సామ్య మారోగ్యం వైషమ్యం వ్యాధి రుచ్యతే । సుఖసంజ్ఞక మారోగ్యం వికారో దుఃఖమేవ చ॥

తా॥ వాతాది దోషములు సమత్వము కలిగి యుండుటయే ఆరోగ్యము. ఆవాతాదులు విషమముగ నుండుట వ్యాధియని తెలియవలయును, ఆరోగ్యమును సుఖమనఁబడును. రోగము దుఃఖమనఁబడును.

## సాధ్యాదిభేదేన వ్యాధి భేదము

శ్లో॥ సాధ్యోఽ సాధ్య ఇతి వ్యాధి ర్ద్విథాతోపి పునర్ద్విధా।
సుఖసాధ్యః కృచ్ఛ్రసాధ్యో యాప్యో యశ్చా ప్రతిక్రియః ॥
యాప్యత్వం యాతి సాధ్య స్తు యాప్యో గచ్ఛ త్యసాధ్యతాం ।
జీవితం హం త్యసాధ్య స్తు నరస్యా ప్రతికారిణః ॥
యాప్యా కేచి త్ర్పకృత్యైవ కేచి ద్యాప్యా ఉపేక్షయా।
ప్రకృత్యా వ్యాధయోఽసాధ్యా కేచిత్కేచి దుపేక్షయా॥

తా॥ రోగము సాధ్యము, అసాధ్యము అని రెండు విధములు. అందు పాధ్యము కూడా సుఖసాధ్యము, కష్టసాధ్యము అని రెండు విధములు. కొన్ని చికిత్సలేని యెడల యాప్యములగును. పథ్యము, చికిత్స మొదలగు వానిని చేయక యుపేక్షించిన యెడ సాధ్యము యాప్యమగును. యాప్యము అసాధ్యమగును. అసాధ్యము మనుజుని జంపును. యాప్యము, అసాధ్యము ఈ రెండును స్వభావము వలనను, ఔషధాదులు లేమివలనను గలుగునని యెఱుంగవలయు, కొన్ని రోగములు స్వభావముగను, కొన్ని చికిత్స లేమివలనను యాప్యములగును. అట్లే, కొన్ని రోగములు స్వభావము గను, కొన్ని చికిత్సలేమి వలనను అసాధ్యములగును.

## కాలమృత్యువు, అగంతుమృత్యువులును.

శ్లో॥ ఏకోత్తరం మృత్యుశత మస్మిన్ దేహే ప్రతిష్ఠితం । తత్రైకః కాలసంయుక్త శ్శేషా స్త్వాగంతవః స్మృతాః
యేత్విహాగంతవః ప్రోక్తా స్తే ప్రశామ్యంతి భేషజైః । జపహోమప్రదానైశ్చ కాలమృత్యు ర్న శామ్యతి ॥
పీడితం రోగసర్పాద్యై రపి ధన్వంతరి స్స్వయం । స్వస్థీకర్తుం న శక్నోతి కాలప్రాప్తం హి దేహినమ్ ॥

తా॥ ఈ మనుష్య శరీరమునందు 101 మృత్యువులు ప్రతిష్ఠింపఁబడియున్నవి. అందు 1 కాలమృత్యువు. దీనికేయుపాయంబును లేదు. మిగిలినవి రోగ రూపంబలగు ఆగంతు మృతువులు. వీనికి అనేకోపాయములు గలవు. ఈ ఆగంతు మృతువులు ఔషధములచేతను, జపహోమదానాదులచేతను శమించును. కాలమృత్యువు శాంతి జెందదు. రోగ సర్పాదులచేఁబీడింపఁబడి కాలవశమునొందిన వానిని సాక్షాత్తు

# బృహద్వైద్యరత్నాకరము

## ద్వితీయ తరంగము

## దోషాదినిర్ణయ విభాగము

శ్లో॥ వాయుః పిత్తంకఫశ్చేతిత్రయోదోషా స్సమాసతః ।వికృతాఽవికృతా దేహం ఘ్నంతి తేవర్ధయంతి చ తా॥ వాతము, పిత్తము, శ్లేష్మము అను నీ మూఁడును దోషములనఁబడు. అవి ప్రకోపించి సంకరమైన యెడల, దేహమునకు బాధగలుగుఁజేయును. యథాస్థితిగ నుండిన దేహమును వృద్ధి బొందించును. కావున సమస్త రోగములకును, ఆ వాతాది దోషముల ప్రకోపమే కారణమని తెలియవలయును.

### వాత స్వరూపము

ఆ మూఁడు దోషములలో, వాతము, రూక్ష, లఘుత్వము, శైత్యము, కాఠిన్య మును గలదై, సూక్ష్మంబై చంచల స్వభావముగలిగియుండు.

### పిత్తస్వరూపము

పిత్తము, మెఱుఁగుగలదై, తీక్షణమై, ఉష్ణము, కొంచెము లఘుత్వమును గలదై, విరేచనమును జేయించునదియై, ద్రవద్రవ్యముగ నుండు.

### శ్లేష్మస్వరూపము

శ్లేష్మము మెఱుఁగుగలదై, శీతలమై, ఘనమై, మందస్వభావము గలదై, మెత్తనై, వాసనతోఁగూడి, స్థిరత్వము కలిగియుండును.

### వాతస్థానము

పక్వాశయము, (నాభికిక్రిందనుండునది) పిఱుఁదులు, తొడలు, చెవులు, ఎముకలు, త్వగింద్రియము, ఇవి వాయువుకు స్థానములు. వీనిలో పక్వాశయము ముఖ్యస్థానంబై యుండును.

### పిత్త స్థానము

నాభి, ఆమాశయము, చెమట, సెలవులు, రక్తము, రసధాతువు, నేత్రములు, స్పర్శనము, ఇవి పిత్తమునకు స్థానములు. వీనిలో విశేషముగ నాభి ముఖ్యస్థానమై యుండును.

### శ్లేష్మస్థానము

ఱొమ్ము, కంఠము, శిరస్సు, బుద్ధి, క్లోమము, గణువులు, ఆమాశయము, రసధాతువు, మేదస్సు, ముక్కు, నాలుక, ఇవి శ్లేష్మమునకు స్థానములు. వీనిలో విశేషముగ ఱొమ్ము ముఖ్యస్థానంబై యుండును.

### వాతాదుల స్వభావగుణము

వాతాదిదోషములును, రసాదిధాతువులును, మలములును, దేహమునకు కారణములు. అందు, వాతము, వికారము జెందకుండిన ఉత్సాహము,

ఉచ్ఛ్వాసనిశ్శ్వాసములు, మనో వ్యాపారము, మలాది చతుర్ధశి వేగముల నడ్డగింపక యుండుట, ధాతువులను సమానగతిని పొందించుట, ఇంద్రియములకు పటుత్వ మును గలుగఁజేయుట మొదలగు పనుల చేత దేహమును పోషించుచుండును. పిత్తము–అన్నవచనము, ఉష్ణగుణము, నేత్రదృష్టి,ఆఁకలి, దప్పి, రుచి, కాంతి, మేధ, బుద్ధి, శౌర్యము, దేహ స్థిరత్వము–స్నిగ్ధత్వము (మెఱుఁగు) సంధులకు బలిమి, ఓర్పు మొదలగు వానిచేత దేహమును పోషించుచుండును.

## వాతకృత్యము

జాఱుట, కూర్చొనుట, నొచ్చుట, నిద్రపట్టకుండుట, చిక్కుట, నొప్పి కలుగుట, పోట్లు పొడుచుట, పగులఁగొట్టినట్లుండుట, ఒడలు పట్టినట్టుండుట, ఒడలు విఱుపు, కుంచుట, తిరుగుట, సంతోషము పుట్టుట, దప్పికలుగుట, వణకుట, బిరుసగుట, గుంటలు పడుట, శోషించుట అవయవములు కదలుట, పొరలుట, భ్రమానుపడుట, నోరువగరు గలిగి యుండుట, నలుపైనను, చామనిచాయయైనను గలుగుట, ఇవి వాయువు పనులు.

## పిత్తకృత్యము

ఉష్ణము, రోగము లేకుండుట, ఆహారవచన కాలమందు ఉష్ణము చేయుట, చెమర్చుట, తెలివి, కోపము, కదలకయుండుట, శోష ఇవి గలుగుట, మదించుట, నాలుకకు కారముపులుసు ఈ రసములు తోఁచుట, దేహమునకు తెలుపు చామని చాయయుగాని, ఎఱుపువన్నె గలుగుట, ఇవి పిత్తమువలనఁ గలుగును.

## శ్లేష్మకృత్యములు

మెఱుఁగు, కఠినత్వము, దురద, శైత్యము, గురుత్వము, సంధులు, కదిసి యుండుట, తిన్ననితనము, కాంతి, శీఘ్రకాలవచనము, అధిక నిద్ర, తెలుపు వర్ణము, నాలుకకు మధురసములవణ రసమును తోఁచుట, బహుకాలము ఉండుట ఇవి శ్లేష్మకృత్యములు.

## వాయుభేదములు, తద్గుణములును

వాయువు – ప్రాణము, ఉదానము, వ్యానము, సమానము, అపానము అని యైదు విధములుకలదై యుండును. అందు ప్రాణవాయువు – శిరస్సునందుండి ఱొమ్ముకంఠము అనువానియందు సంచరించుచు బుద్ధిని హృదయమును ఇంద్రియ ములను చిత్తమును ధరించి యుండును; ఉమియుట, త్రేఁపులు, తుమ్ము, నిశ్వాసము అన్న కబళముల మ్రింగించుట ఈ పనులను చేయును – ఉదానవాయువు – ఱొమ్మున నుండినదై మాటలాడుటకు ప్రయత్నము చేయించును; కాంతిని బలమును వర్ణమును జ్ఞాపకశక్తిని గలుగుచేయుచు, ముక్కు – నాభి స్థానము – గొంతు వీని యందు సంచరించుచుండును. వ్యాన వాయువు – దేహమంతట సంచరించుచు మహావేగము గలదై హృదయమునందుండును; తిరుగుట, ఒడలు వంచుట, ఓడలు ఉబకచేయుట కనుఱెప్పలు మూయుట, తెఱచుట మొదలగు సమస్త క్రియలను

# బృహద్వైద్యరత్నాకరము

## జ్వరాధికారము

శ్లో ॥ జ్వరోఽతిసారోగ్రహణీచార్శోఽజీర్ణం విషూచికా ।సాలసా చ విలంబీ చకృమిరు క్పాండుకామలాః ॥
హలీమకం రక్తపిత్తం రాజయక్ష్మా క్షతక్షయః ।కాసో హిక్కా తథా శ్వాస స్స్వరభేద స్త్వరోచకః ॥
ఛర్ది స్తృష్టా చ మూర్ఛా చ రోగాః పానాత్యయాదయః ।
దాహాఖ్య స్త్వపరోన్మాదోఽప స్మారోఽథానిలామయః ॥
వాతరక్త మురుస్తంభ శ్చామవాతోఽథ శూలరుక్ ।
పక్తిజం శూల మానాహ ముదావర్తోఽథ గుల్మరుక్ ॥
హృద్రోగో మూత్రకృచ్ఛ్రం చ మూ&రతాఘాత స్తథాశ్మరీ ।
ప్రమేహో మధుమేహశ్చ పిటికాశ్చప్రమేహజాః ॥ మేదోదోషోదర శ్శోథో వృద్ధి శ్చ గలగండకః॥
గండమాలాపచీగ్రంథి రర్బుదం శ్లీపదం తథా
విద్రధి ర్వ్రణశోథ శ్చ ద్వ్యావ్రణౌ భగ్న నాడికా । భగందరోపదంశౌ చ శూకదోష స్త్వగామయః ॥
శీతపిత్త ముదర్ద శ్చ కోఠ శ్చైవామ్లపిత్తకమ్ ।విసర్పా శ్చ సవిస్ఫోటా స్సరోమంత్యో మసూరికాః ॥
క్షుద్రాస్య కర్ణనాసాక్షి శిరస్త్రీ బాలకామయాః।విషంచే త్యయ ముద్దేశ స్సంగ్రహేఽస్మి న్ప్రకీర్తితః ॥

తా॥ జ్వరము – అతిసారము – గ్రహణి – అర్శస్సు – అజీర్ణము – విషూచిక – అలసము–విలంబి – కృమి – పాండు – కామల – హలీమకరము – రక్తపిత్తము – రాజయక్ష్మ – క్షత్రము – క్షయము – కాసము – హిక్క – శ్వాసము స్వరభేదము – అరోచకము – ఛర్ది–తృష్ణ–మూర్ఛ – పానాత్యయము – తాపము – ఉన్మాదము–అపస్మారము – వాతము – వాత రక్తము – ఊరు స్తంభము – ఆమవాతము – శూల – పరిణామ శూల – ఆవాహము – ఉదావర్తము – గుల్మము – హృద్రోగము – మూత్రికృచ్ఛ్రము – మూత్రాఘాతము – ఆశ్మరి – ప్రమేహము – మధుమేహము – మేహపిటికలు – మేదో రోగము – ఉదర రోగము – శోథము – అండ వృద్ధి – గళ గండము – గండమాల – అపచి – గ్రంథి అర్బుదము – శ్లీ పదము – విద్రధి – శ్రవణశోథము – భగ్న వ్రణము – నాడీ వ్రణము – భగందరము – ఉపదంశము – శూక రోగము – చర్మరోగము – శీత పిత్తము – ఉదర్దము – కోఠరోకము – ఆమ్లపిత్తము – విసర్పము – విస్ఫోటము – రోమంతి – మసూరిక – క్షుద్రరోగములు – మఖ కర్ణ నాసికా నేత్ర శిరోరోగములు – స్త్రీ రోగము – బాల రోగము – విషరోగము – అనునీరోగంబు లీ గ్రంథమునందుఁ జెప్పఁబడినవి.

### జ్యోతిశ్శాస్త్రాభిప్రాయమునను సరించి జ్వరోత్పత్తి శాంతి ప్రకారము

నీచస్థితస్య భానో ర్దశాక్షినాశం జ్వరం శిరోరోగమ్ ।
బంధన మత్యధ్వరుజః కుష్ఠస్య చ దర్శనం చిహ్నామ్ ॥
జనయతీతిశేషః క్షీణేందుదశాయామప్యేవం ।
అన్యచ్ఛ - సారావళ్యాం -
సుహృద్బంధుసమాయోగో భూనిమిత్తే కలిర్భవేత్ ।
దేహపీడా జ్వరో వ్యాధి శ్శిఖిమధ్యగతే బుధే ॥

శనేరంతగ్గతే తమస్య ప్యేవం; తత్తద్గ్రహవైకృత నిరాకృతయే జపహోమాదికం కుర్యాత్ ; యథాహ హారీతః -జన్మాంతరకృతం పాపం వ్యాధిరూపేణ బాధతే ।
తచ్ఛా తి రౌషధై ర్దానైజపప హోమ సురార్చనైః ఇతి.

తా॥ జనన కాలంబున సూర్యుఁడును - క్షీణ చంద్రుఁడును - నీచస్థానగతులైరేని - వారి దశ యందు జాతకునికి నేత్రనాశము - జ్వరము - తలనొప్పి - కారాగృహవాసము. మిక్కుటమైన సంచారము వలనఁ గలుగు రోగములు - కుష్ట -లోనగు వ్యాధులు కలుగును. మరియు సారావళియందు - కేతు దశలో బుధభుక్తి యందును, శనిదశలో రాహు భుక్తియందును - జాతకునికి మిత్రులు - బంధువులు వీరిచేరిక, భూ విషయమైన వివాదము, శరీరమునకు బాధ, జ్వరంబున కలుగును.ఆయా గ్రహముల వలనఁ గలుగు పీడలు నివర్తించుటకు, జపహోమా దులను జేయువలయు. ఈ విషయమై హారీతునివచనము - పూర్వజన్మమునందుఁ జేసిన పాపము - ఈ జన్మంబున - వ్యాధిరూపముగ బాధించును. అది ఔషధ - దాన - జప - హోమ - దేవతా పూజలచే నివర్తించును -అని తత్ర నీచగేరవౌ తద్బాధోపశాంతయే "ఆకృష్టెనేతి', జపః, ఆర్కిభి స్సమిద్భి ర్జుహుయాత్, ధేనుందద్యాత్.

మనశ్శిలైలా సురదారుకుంకుమై రుశీరయష్టీమధుపద్మకాన్వితైః ।

సతామ్రపుష్పైర్విషమస్థి తేరవౌశుభావహంస్నానము దాహృతంబుధైః॥

విద్రుమంచథార్యం. క్షీణేందుదశాజనితబాధోపశాంతయే "యథా ఇమందేవే" తిజప. పాలాశీభి స్సమిద్భి ర్జుహుయాత్, శంఖందద్యాత్.

పంచగవ్య గజదానవిమిశ్రై శ్శంఖశుక్తకుముదస్ఫటికైశ్చ ।

శీతరశ్మికృతవైకృతే హితం స్నామేత దుదితం నృపతీనామ్

రౌప్యం ముక్తాఫలం చ ధార్యం. కేతుదశాంతర్గత బుధజనిత దురితక్షయాయ ఉద్బుధ్యస్వేతి మంత్రజపః॥ అపామార్గ సమిద్భిర్జుహు యాత్, హేమ దద్యాత్.

గోమయాక్ష తఫలైస్సరోచనైః క్షౌద్రశుక్తిభవమూల హేమభిః ।

స్నానముక్త మిద మత్ర భూభృతాం బోధనాశుభవినాశనంబు ధైః॥

హేమధార్యం, శనైశ్చరాన్తర్గత రాహుజనితదురితోపశమాయ "కయా

నశ్చిత్ర" ఇతిమంత్రేణ జపః । దూర్వాసమిద్భిర్హోమః । ఆయసంచదద్యాత్.

అసితతిలాంజన లోధ్ర బలాభి శ్శతకుసుమాఘనలాజయుతాభిః

రవితనయే కథితం విషమస్థే దురిత హృదాప్లవన మునిముఖ్యైః ।

రాజావర్త పరిధానంచ.

తా॥ నీచస్థానగతుండగు రవి వలనఁ గలుగు బాధ నివర్తించుటకు "ఆకృష్ణేన" అను మంత్రజపమును, జిల్లేడు సమిధలచే హోమమును, ధేను దానమునుంజేయ వలయు మరియు - మణిశిల, - ఏలకులు - దేవదారు - కుంకుమ పువ్వు - వట్టివేళ్ళు - అతిమధురము - పుష్కరమూలము - పాదిరి వీనిని ఉదకమునందు వేసి స్నానము సేయించిన శుభావహము. పగడములను ధరించవలయు. క్షీణచంద్ర దశ వలనఁ గలిగెడి బాధ నివర్తియగుటకు, "యథాఇమందేవ" అను మంత్ర జపము

# 34 - విసర్పరోగాధికారము

## జ్యోతిశ్శాస్త్రము

అథ విసర్ప విస్ఫోటక రోమంతిక మసూరికాదీనాం జాతకాభి
ప్రాయేణ హేతు మాహ తత్ప్రతీకారంచ -
నిధనస్థే దివానాథే భూసుతేన విలోకితే ।
విసర్పస్ఫోటకా రోగా జాయంతే తస్య జన్మనః ॥
అష్టమ స్థాన స్థిత భౌమావలోకిత భానుజనిత విసర్పాదిదోషోపశాంత
యే యథోక్తమేవ జపహోమస్నానదానాదికం కుర్యాత్ ॥

తా. సూర్యుఁడు అష్టమ స్థానమందుండి, అంగారకునిచేఁజూడఁబడిన యెడల జాతకుఁడు, విసర్పము, స్ఫోటకము మొదలగు రోగములు గలవాఁడగును. ఇది శమించుటకు సూర్యప్రీతికై, పూర్వోక్త జప, హోమ, స్నాన, దానాదికమును జేయవలయు.

## కర్మ విపాకము

అథ విసర్పాదిరోగాణాం కర్మవిపాకే హేతుమాహ తత్ప్రతీకారంచ ।
అమేధ్యదాతా విసర్పవాన జాయతే స మాసం పయోవ్రత మాచరేత్ ॥
బౌధాయనః - సర్పౌ స్తుయః ఖాదయతి స విసర్పీభవేన్నరః ।
దానేనోపశయః కార్యో హోమేన చ విశేషతః ।
పలేన నా తద ర్ధేన తదర్ధా ర్ధేనావా పునః ।
కుర్యా న్నాగం సువర్ణేన ఫణాపంచకసంయుతః ।
మాణిక్యాని చ దేయాని ప్రత్యేకం ఫణపంచకే ।
రత్నం పుచ్ఛే తథా దేయం వజ్రం లోచనయో స్తథా ।
ఏవం నాగం శుభం కృత్వా కుంకుమేనానులేపయేత్ ।
రక్తవస్త్రేణ సంవేష్ట్య తామ్రపాత్రోపరి వ్యసేత్ ।
పాత్రస్య చ పరీమాణం పలానా మష్టకం విదుః ।
ఉపచారై ష్షోడశభి రర్చయే న్నాగ ముత్తమమ్ ।
ఆచార్య స్సర్వశాస్త్రజ్ఞో ధర్మశాస్త్రపరాయణః ।
హోమంచాపి ప్రకుర్వీత సమిదాజ్యతిలై శ్శుభైః।
నమో-స్తు సర్పేభ్యఇతి త్రిభ ర్మంత్రై ర్యథా క్రమం।
అష్టో త్తర సహస్రం తు అష్టోత్తర శతంతు వా ।
హుత్వా చాహుతిసంపాతైః పాత్రే చైకీకృతం స్వయం ॥
ఆచార్యో-ంగాని చాభ్యజ్య రోగిణాం తు విసర్పిణాం ॥
ఋగ్భిస్తు సర్పరాజ్ఞీభి ర్భూమిర్భూమ్యాదిభిః క్రమాత్ ॥
స్వస్థో-సాయథాభవతి గాత్రాణిచాపిరోగతోముక్తానిభవంతిః ॥
గుగ్గులుం చ సుగంధం చ పుష్పదారు చ నిక్షిపేత్ ।
ప్రకల్ప్య కలశే కుర్యా దభిషేకం జలైశ్శుభైః ।
నమో-స్తు సర్పేభ్యఇతి సార్పై స్తల్లింగకైరపి ।
హిరణ్యవర్ణాశ్శుచయః పవమానానువాకతః ।
ఆపోహిష్ఠామయఇతి శన్నో వాతముదీరయేత్ ।
ఉత్సాదితాంగరుచిరం లింపే దగరుచందనైః ।
తత స్సమర్చయే ద్యత్నా న్నాగం పుష్పాక్షతాదిభిః ।
సర్పదైవతమంత్రేణ ఆచార్యోపి సమర్పయేత్ ।
అనంతం సర్పరాజం తు ఆచార్యయ నివేదయేత్ ।
యో ధత్తే పృథివీం కృత్స్నాం సశైలవనకాననాం ।
క్షీరాబ్ధౌ యస్య శయ్యా చ వాసుదేవస్య శాఙ్గిణః।

స్వీయదానేన నాగో-సౌ సర్వవ్యాధిం వ్యపోహతు।
వైసర్పకవికారం చ త్వగ్దోషజనితం తథా
రక్తదోషోద్భవం వాపి మాతృతః పితృతోపివా ।
అంగప్రత్యంగసంభూతం వికారంమే వ్యపోహతు । ఇతిదానమంత్రః॥
ఏవందత్వా తు తన్నాగ మాచార్యాయ సదక్షిణం ।
భూమౌ ప్రణమ్య శిరసా శనై శ్శతపదం ప్రజేత్ ।
ఆచార్యేణావ్యసుజ్ఞాత స్స్వగృహం ప్రవిశే త్తతః।
బ్రాహ్మణావ భోజయిత్వా తు స్వయంభుంజిత బంధుభిః ॥
ఇతి విసర్పపిటికాస్ఫోటాదిహరు నాగదానవిధిః.

తా. ఆ మేధ్యము నిచ్చువాఁడు విసర్పరోగముగలవాఁడగును. వీఁడొక్క మాసము పయోవ్రతమును జేయవలయు. మరియు- సర్పములచేఁ దినిపించువాఁడు విసర్పరోగముగలవాఁడగునని బౌధాయనుఁడు వచించెను. ఇది శమించుటకు- యథాశక్తిగ- బంగారముచే ఐదు పడగలుగల సర్ప ప్రతిమను జేయించి ప్రతి పడగయందును మాణిక్యములనునిచి –తోఁక ముందొక రత్నమును చెక్కి, నేత్రముల యందు వజ్రములనునిచి, కుంకుమలేపనము చేసి ఎర్రని వస్త్రమును గట్టి ఎనిమిది పలముల ఎత్తుగల తామ్రపాత్రయందునిచి - షోడశోపచారములచేఁ బూజించి శ్లోకోక్తప్రకారము, సర్వశాస్త్రజ్ఞుఁడును, ధర్మశాస్త్రపరాయణుండునగు ఆచార్యునిచే - హోమాదులఁ జేయించి “యోధత్తేపృథివీం సర్వాం - వికారం మేవ్యపోహతు” అను మంత్రమును జెప్పి దానము సేయువలయు. దీనివలన విసర్పము, స్ఫోటకము, మసూరికా, పిటికలు, మొదలగునవి నశించును.

## వై-విసర్పరోగ భేదములు

విసర్పరోగము, శోఫరోగమువలెనే ప్రత్యేక వాత - పిత్త - కఫములచేతను, ద్వంద్వముల చేతను, సన్నిపాతముచేతను, అభిఘాతము చేతను, ఆవాతాదుల గుణసంకరముచేతను పుట్టును, ఆవిసర్పము, పూర్వకర్మవశమువలన, ఒకప్పుడు వెలుపల, ఒకప్పుడు లోపలను, ఒకప్పుడు వెలుపలలోపలను, ఇట్లు మూటియందును నిలిచియుండును, ఇవి క్రమముగ నొకటి కంటె నొకటి కష్టసాధ్యములు.

## విసర్ప రోగ నిదానము

ప్రకోపకరములైన, చేఁదుపదార్థములు, ఉష్ణ పదార్థములు మొదలగువాని చేతను, విశేషముగ విదాహకరమగు పదార్థముల చేతను ప్రకోపించిన వాతాదిదోషములు దేహమునందు శీఘ్రముగ వ్యాపించి దేహమంతట బురదపూసినట్టుండెడి వాపును గలుగఁజేయును. ఇది విసర్పమనఁబడును. ఆదోషములు- దేహములోపల ఉన్న యెడల లోపలను, వెలుపలనున్న యెడల వెలుపలను, లోపలవెలుపల రెండియందు నుండిన యెడల రెంటియందును విసర్పమును గలుగఁజేయును.

## అంతరాశ్రయ - బహిరాశ్రయ విసర్ప లక్షణము

హృదయాది మర్మస్థానములు తపించుట, మూర్ఛ కలుగుట, చెవులు, ముక్కు మొదలగునవి విశేషముగ అదరుచుండుట, విశేషముగ దప్పియగుట, మలమూత్రాది

# యోనిరోగప్రకరణము

## జ్యోతిశ్శాస్త్రము

వృశ్చికరాశిస్థే శుక్రే స్త్రీణాంయోనిదోషోజాయతే । స్త్రీపుంసయో ర్జన్మఫలతుల్యత్వాత్ । శుక్రజనితోపశాంతయేపూర్వోక్తమేవకుర్యాత్ ॥

తా. శుక్రుఁడు వృశ్చికరాశియందున్నపుడు జనించిన స్త్రీ యోనిదోషముగలది యగును. ఇది శమించుటకు, శుక్రప్రీతిగా పూర్వోక్తజపహోమాదుల జేయునది.

## కర్మవిపాకము

మృతే భర్తరి యా నారీ బ్రహ్మచర్యవిఘాతినీ ।సా భవే ద్వ్రణదోషేణ సంభోగం క్షమతే న తు । సంభోగానంతరం తీవ్రవేదనా పురుషస్య తు ।సా నీలవృషభావ దద్యా న్మధుసర్పిస్తిలానపి దద్యాత్ ఇతి యోని దోషహరో విధిః.

తా. భర్త చనిపోయిన వెనుక బ్రహ్మచర్యవ్రతము జరుపక యథేచ్ఛగ బ్రవర్తించు స్త్రీ యోనియందు వ్రణదోషముచే సంభోగమును ఓర్వలేనిదై సంభోగానంతరము తీవ్ర వేదనగలదియగును. ఇది శమించుటకు నల్లని వృషభములను, తేనె, నేయి, తిలలు వీనిని దానము చేయవలయు.

## వై-యోనిరోగభేదములు

దుష్టాహారము, దుష్టశుక్లము, దుష్ట రక్తము వీనివలన ఇరువది విధములైన యోనిరోగములు గలుగును. అవెవ్వియనఁగా వాతయోని, పిత్తయోని, శ్లేష్మయోని, ఉదావర్త, విప్లుత, రక్తయోని, జాతఘ్ని, అంతర్ముఖి, శుష్క, వామిని, లోహితక్షయ, పరిప్లుత, మహాయోని, షండ, అతిచరణ, ప్రాక్చరణ, సూచీముఖి, కండూల, కర్ణిని, ఉపప్లుత అను నీ ఇరువదియు యోని రోగములు పేళ్లు.

వాతయోని లక్షణము - మిట్టపల్లములుగల చోట బరుండుట, అతిమాత్రమైథునము, ఆర్తవము (రక్తము) చెడుట, దుష్ట పదార్థభక్షణము, వీర్యదోషము, దైవ యోగము, వీనివలన యోనియందు వాయువు ప్రకోపించి, నొప్పి, పోట్లు, నిడివిగ నుండుట, మానుపడినట్టుండుట, చీమలు ప్రాఁకినట్టుండుట, చర్మముబిరుసెక్కుట, ధ్వనికలుగుట, నురుఁగుగను, ఎఱ్ఱగను, నల్లగను, కొద్దిగను, సన్నగను, వెచ్చగను, ఆర్తవము స్రవించుట, గజ్జలు, ప్రక్కలు, ఇవి జారుట నొచ్చుట ఈ లక్షణములను, క్రమముగ గుల్మమును, అనేక విధములగు ఆయా రోగములనుం గలుగజేయును. ఇట్టి రోగము గలది వాతయోని యనఁబడును. పిత్తయోని లక్షణము - పిత్తము తన ప్రకోపకారణములచే దుష్టమై యోని యందునిలిచి, మంట, ఉడికినట్టుండుట, వెచ్చన, దుర్గంధము, జ్వరము, ఈ గుణములను చేయును. మిక్కిలి వేడిగను, అధికముగను, పీనుఁగు కంపుగలదిగను, నీలముగను, పచ్చగను, నల్లగను ఆరక్తవమును స్రవింపఁజేయును. ఇది పిత్తయోని రోగమనఁబడును. శ్లేష్మయోని లక్షణము-కఫమును చేయునట్టి వస్తుసేవన చేత కఫము ప్రకోపించుటవలన యోని - వేదనలేక చల్లనై, దురదగలదై తెల్లనై బంకగలదై యుండును. ఆర్తవరక్తము తెల్లగను, బంకగను స్రవించును. ఇది శ్లేష్మయోని రోగమనఁబడును.

ఉదావర్తయోని లక్షణము – వేగోదావర్తనము చేత, వాయువు, యోనిని మిక్కిలి పీడించుటవలన, యోని యందు రక్తము నురుఁగు గట్టి, అతి ప్రయాసముగ అతిశయముగ స్రవించును గనుక ఇది ఉదావర్తయోని యనఁబడెను.

ఉపప్లుతయోని లక్షణము – వాతశ్లేష్మరోగముచే వ్యాప్తమై తెల్లగను, బంకగను రక్తమును స్రవింపఁజేసెడి యోని ఉపప్లుత మనఁబడును.

రక్తయోనిలక్షణము – వేదన గలిగి యెల్లప్పుడు అధికముగ రక్తమును స్రవించుచుండిన యెడల రక్తయోనియనఁబడును.

జాతఘ్నియోని లక్షణము – యోనియందు ఆర్తవము ఉడుకుట వలన గలిగి, పుట్టిన శిశువును వాయువు చంపుచుండును గనుక ఇది జాతఘ్నియోని అనఁబడును.

అంతర్ముఖయోని లక్షణములు – కడుపునిండుగ భుజించి, మిట్టపల్లములుగ గూర్చుని సంభోగముచేయుటవలన, వాయువు, అన్నము చేత పీడింపఁబడి, యోని సంబంధమగు నరమునందు నిలిచినదై యోనిముఖమును వంకరగా చేయును. ఆయోని యందలి ఎముకకును మాంసమునకును బాధ కలుగఁజేయును. ఇది అంతర్ముఖయోని యనఁబడును.

శుష్కయోని – ఋతుకాలమందు వేగమును ధరించుట వలన, వాయువు దుష్టమై మలమూత్రములను కట్టును. యోనిని ఎండగొట్టును. యోనినొచ్చును. ఇది శుష్కయోని యనఁబడును.

వామిని యోని లక్షణము – గర్భాశయమందుండు శుక్లమును, గర్భధారణ దినమునకు ఆరవనాడుగాని, ఏడవనాడు గాని, నొప్పితో గాని, నొప్పిలేక గాని, యోని ముఖము నుండి స్రవింపఁజేసిన యెడల అది వామినియోని యనఁబడును.

లోహిత క్షయ లక్షణము – వాతపిత్తములచేత యోనియందు రక్తము క్షయించుటవలన యోని మంట గలిగి శుష్కించి, వర్ణహీనమైయుండిన యెడల అదిలోహిత క్షయ యనఁబడును.

పరిప్లుతయోని లక్షణము – పైత్త ప్రకృతిగల స్త్రీ, పురుషునితో సంగమము చేయునప్పుడు, తుమ్మును తేఁపును ఆఁపుటవలన, వాయువు పిత్తముతోఁ గూడి, యోనికి ఉబ్బును గలుగజేయును. యోనిని తాఁకిన నొచ్చును. నీలముగను, పచ్చగను, రక్తము నొప్పితోఁ గూడ స్రవించును. పొత్తి కడుపు, కడుపును బరువుగ నుండును. బేదియగును. అరోచకము కలుగును. పిరుఁదులు, గజ్జలు వీని యందు పోట్లు గలుగును. జ్వరము వచ్చును. ఈ లక్షణములు గలది పరిప్లుతయనఁబడును.

మహాయోని లక్షణము – వాయువు దుష్టమై, యోని ముఖమును, గర్భ కోష్ఠమును స్తబ్ధపరచి, నానాటికి యోని విస్తరించి, కండ పెరిగి జారునట్లు చేసి, వాతయోని వలె బాధగలిగియుండునట్లు చేసి బహుబాధను గలుగజేయును. ఇది మహాయోనియనఁబడును.

# అర్శోరోగ చికిత్స

మూలములను తీయుటకు ఔషధములు, క్షారములు, శస్త్ర కర్మ, అగ్ని కర్మ ఈ నాలుగు ఉపాయములు కలవు. అందు మొదట ఔషధములు చెప్పఁబడుచున్నవి. వాయువు అనులోమముగ (సవ్యముగ) సంచరించుటకును అగ్నికి బలము గలుగుటకును, అనుపాన, ఔషధ, పదార్థములను నిత్యము ఆర్శోరోగులు భుజించుచుండవలయు. ఎండిన మొలలుగల వారు లేపనము మొదలగు తీక్షణ క్రియలు చేయవలయు. రక్తము స్రవించు మొలలకు రక్తపిత్త రోగ చికిత్స చేయవలయు.

## లేపము

బొంత జెముదు పాలు, పసుపు వీనిచే లేపనము చేసిన యెడల, మొలలు నశించును. చేఁదు బీరపొడిని లేపనము చేసినను మొలలు వీడిపడును. జిల్లేడు పాలు బొంతజెముదు పాలు – చేఁదు సొరయొక్క చిగుళ్ళు, కానుగ చెక్క రసము మేఁక మూత్రము వీనినేకము చేసి నూరి లేపనము చేసిన మొలలు వీడిపడును. చేఁదు బీర పండ్లను నూరి వత్తిగా చేసి గుదమందునునిచిన మొలలు పీడిపడును. చేఁదు పొట్ల వేళ్ల కల్కమును లేపనము చేసి రక్తము కారుచుండెడి మొలలు నశించును. కరక్కాయ, చేఁదు బీరపొడి వీనిని నూరి నురుఁగుతో గూడ లేపనము చేసిన యెడ లింగము మీఁద కలిగిన అర్శస్సులు నశించును. ఉత్తరేణివేళ్ళక్షారము, హరిదళము, వీనిని నూరి లేపనము చేసిన చిరకాలముగ లింగము మీఁదనుండు అర్శస్సులు నశించును. అర్శస్సుల యందు మలము అంటుకొనిసరిగా వెడలని యెడల వాతాతిసారమునకు వలె చికిత్స చేయవలయు. మలము అధికముగా అర్శస్సులయందు నిలిచి యున్న యెడ ఉదావర్తరోగము నకు వలె పలుమారు చికిత్స చేయవలయును. అర్శస్సుల వలన మలబద్ధకము కలిగిన యెడ మజ్జిగలో బిడా లవణము, ఓమము కలిపి త్రాగవలయు. వాత, శ్లేష్మ, అర్శస్సుల యందు నేయి కలిపి గాని, లేక వట్టి మజ్జిగ గాని త్రాగవలయు. దీనికి మించిన యౌషధము లేదు. దీని ప్రతాపమువలన గుదము నందు తిరుగా మొలలు మొలవవు.

చిత్రమూలపు వేరు పట్టను నూరి ఒక కుండలోపల పూసి, అందు అవుపాలు పోసి దానిని పెరుఁగు చేసి దానిని మజ్జిగ చేసిగాని, లేక ఆ పెరుఁగును గాని పానము చేసిన అర్శస్సులు మానును. కరక్కాయను బెల్లములో కలిపి భక్షించిన పిత్తశ్లేష్మములు శమించును. గజ్జి, దురద నశించును.

పిప్పళ్ళు, కరక్కాయ, వీనిని నేతిలో వేయించి బెల్లము కలిపి భక్షించినను, తెగడ, నేపాళపు వేళ్ళు వీనిని చూర్ణము చేసి భక్షించినను, విరేచనమై, అర్శస్సులు నశించును.

నువ్వు, జీడిగింజలు, వీనిని పొడి చేసి భక్షించిన అగ్నిదీప్తి కలుగును. కుష్టువు మూలములు నశించును. గోమూత్రము రాత్రి యందు కరక్కాయను ఊరవేసి, ఉదయమున బెల్లము కలిపి భక్షించినను, లేక పిప్పళ్లు, మోడి, చవ్యము, సొంటి, చిత్రమూలము వీనిని మజ్జిగలో వేసి పానము చేసినను, మూలములు నశించును. కందగడ్డకు మన్ను పట్టించి పుటపాకముగా ఉడక బెట్టి తీసి పిమ్మట నూనె, ఉప్పు కలిపి భక్షించిన మూలము నశించును. నల్ల నువ్వులను కల్కముచేసి భక్షించి వెంటనే చన్నీళ్ళను పానము చేసిన యెడల అర్శస్సులు నశించును. దంతపటుత్వము, శరీరపుష్టియు గలుగును.

### నాగరాదిమోదకము

సొంటి, జీడిగింజలు, వృద్ధదారు, వీనిని చూర్ణము చేసి చూర్ణమునకు సమముగ బెల్లము వేసి ఉంటలు చేసి మరల ఆ ఉంటకు రెండింతలు బెల్లము చేర్చి భక్షించిన సమస్త మూలరోగములు నశించును. దేహమునకు పుష్టి కలుగును.

### స్వల్పసూరణ మోదకము

మిరియాలు 1 భాగము, సొంటి 2 పాళ్లు, చిత్రమూలము 3 పాళ్ళు, కంద 4 పాళ్లు, అన్నిటికి సమము బెల్లము వీనిని ఉంటలు వేసి భక్షించిన జఠరాగ్ని దీపనము గలుగును. గుల్మము, శూల, శ్లీపదము, అర్శస్సులు ఇవి నశించును.

### బృహత్సూరణ మోదకము

అడవికంద 16 పాళ్ళు, చిత్రమూలము 8 పాళ్ళు, సొంటి 4 పాళ్ళు, మిరియాలు 2 పా, త్రిఫలాలు, పిప్పళ్ళు, మోడి, తాళికపత్రి, జీడిగింజలు, వాయువిళంగాలు ఇవి దినుసుకు 4 పాళ్ళు, నేలతాడిగడ్డలు, 8 పాళ్ళు, వృద్ధదారు 16 పాళ్ళు, గుంట గలగరాకు 2 పాళ్ళు, ఏలకులు 2 పా, వీనినన్నిటిని చూర్ణము చేసి, దీనికి రెండింతలు బెల్లము కలిపి ముద్దలు చేయవలయు. వీనిని భక్షించునపుడు, గురుత్వ, వీర్యవృద్ధికర పదార్థములను భుజించవలయు అగస్త్యమహామునిచేఁ జెప్పఁబడినది. దీనివలన అగస్త్యుఁడును, భీమసేనుఁడును, అధికముగ భుజించువారలైరి. ఇది జఠరాగ్నిని వృద్ధి చేయుటయే గాక, శస్త్ర, క్షార, అగ్ని కర్మలు లేకయే అర్శస్సులను నశింపఁ జేయును. మరియు వాపు, శ్లీపదము, విషము, గ్రహణి, వాతము, వెక్కిళ్లు, ముదిమి ముడతలు,వెంద్రుకలు, నెరపు, శ్వాసము, కాసము, క్షయరోగము, ప్రమేహము, ప్లీహ, వీనిని నశింపఁజేయును. మేధ, శరీరపుష్టి, ఆయురారోగ్యవృద్ధియు గలుగును.

### ప్రాణదగుటికలు

సొంటి 12తు, మిరియాలు 16తు, పిప్పళ్ళు 10 తు, చవ్యము 4 తు, తాళిశపత్రి 4 తు, నాగకేసరాలు 2 తు, మోడి 8 తు, ఆకుపత్రి 5 మాషముల యెత్తు, సన్నయేలకులు, లవంగ చెక్క, తామరతూండ్ల ఇవి దినుసుకు 10 మాషముల యెత్తు, బెల్లము 120 తు, వీనినన్నిటిని చూర్ణము చేసి, తానికాయంత ఉంటలు చేయవలయు దీనిని భోజనమునకు పూర్వము గాని, భోజనమైన తరువాత గాని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bruhat+Vaidya+Ratnakaram**

* * *